1. ఒక్కఁడే మన కర్తయుండు దేవుడని యున్ – జక్కగాను సృజియించు – సంహరించు ననియున్ – నిక్కముగఁ దెలిసికొండీ మన సహాయమే – మక్కరలేకుండ మనల = మిక్కుటపు పరిపాలనపు బలముచేఁ జేసె – మృత్తుచే మానవులఁగ – దిక్కు = గానక తిరుగు గొ – గ్రెల వలె మనము చెదరఁ – దిరుగఁదన దొడ్డిఁబెట్టె – నో జనులారా ॥ఘనుఁడైన॥
2. మే మందరము వందనపు పాటతో మూగి – మించు నీ గుమ్మములలో – మామా స్వరము లెత్తుదుము నభము పొదవుగా – మధురలయ సహితముగను – భూమియున్ దనదు పదివేల జిహ్వల వలఁ – బొందైన నీ నగరి కా – ధామంబులను గాన సన్నుతి వితతిపూరి – తమ్ములుగఁ జేయు దేవా యో జనులార ॥ఘనుఁడైన॥
3. ధరయంత విస్తారమైయున్నది నీ యాజ్ఞ – తగ విరహితాద్యంతమై – స్థిరమైన కాలంబువలెనె యున్న దయదయ – పొరలిపోవుచు నున్నవ = త్వరముల్ నిలిచిపోయి నప్పటికిని నీదు – సత్యంబు నిలిచియుండున్ – వర శిలా ఖండ పర్వతము తోడను సాటి – వన్నె కెక్కుచు నెంతయున్ ఓ జనులార ॥ఘనుఁడైన॥

– విలియం డాసన్

## 62 అనంత సహాయుడగు దేవుడు

రా – శహన తా – మిశ్రచాపు

1. గతకాలములయందు – ఘనసహాయుడ దేవా – హితనిరీక్షణ నీవే – యెన్నేండ్లకైన = అతిగా వీచినగాడ్పు – లందు దుర్గంబీవై – నిత్యాంత గృహమీవె – నిత్యఁడౌ ప్రభువా ॥గత॥
2. నీ సింహాసన ఛాయ – లో సురక్షితముగ – వాసము సేయుదుము – భవ్యగుణతేజా = నీ సుబాహువేచాలు – నిశ్చయ సురక్షా – వాసముఁగా నొప్పు – ప్రభువా ఘన దేవా ॥గత॥
3. నగముల్ వరుసనిలిచి – నగధరనిర్మాణ – మగుటకు మున్నేయ – నంత ప్రభు నీవు – అగణితవత్సరము – నీవే మా –భగవంతుడవు నిన్ను ప్రణుతింతు మేము ॥గత॥
4. వేయి యుగములు నీకు – దెసగతించిన యొక్క – సాయంత్ర సదృశము = సవిత్రుడురు శో – భాయుతముగ లే – వక ముందు రాత్రిలో – ప్రహరము సుమియవ్వి ॥గత॥



5. గతకాలములయందు – ఘన సహాయుడ దేవా – హితనిరీక్షణ నీవే – యెన్నేండ్లకైన = క్షితిజీవితాంతము – గతిగానుండుము దేవా – నితాంత గృహ మీవె – నిత్యుడౌ ప్రభువా ॥గత॥

– జాన్ చౌధరి

## 63 త్రియేక దేవునికి స్తుతి

రా – శంకరాభరణము (చాయ: అన్నామన యేసు) తా – ఏక

పరమపురి కల్పభూజ – నిరత భూసరుల పూజ = యురుతరచిత మహిమతేజ – వరస్తుతి సల్పెదము రాజ ॥పరమ॥

1. జనక సుత శుద్ధాత్మ – యను పేరిట యేకాత్మ = ఘనతర సంరక్ష ప్రేమ – ననిపి మము కనికరించు ॥పరమ॥
2. నీవే మా ప్రాపువంచు – నెరనమ్మి యుందు మంచు = భావంబున దలఁచు వారిఁ – బావనులఁ జేయు సదా ॥పరమ॥
3. కలుషంబులను హరింప – నిల సైతానును జయింప = బలుమారు నిను దలంచు – బలము గల ప్రభుఁడ వీవే ॥పరమ॥
4. ఈ లోక పాపనరులు – చాల నిను నమ్మి మరల = దూలిచే దారుణ సై – తానును బడఁద్రొక్కివేయు ॥పరమ॥
5. అల్ఫా ఓ మేగయును – నాద్యంతంబులును = కల్పాంత స్థాయువైన = కర్తా కరుణించు మమును ॥పరమ॥

– పాలపర్తి యాకోబు

## 64 దేవుని ప్రేమ

రా – సురటి (కూడికొని యున్నాము) తా – ఆది

ఎంత ప్రేమించెనో – దేవుఁడు మనపై – నెంతదయఁజూపెనో = వింతగల యీ దైవప్రేమను – సొంతమున ధ్యానింపరే ॥ఎంత॥

1. పనికిమాలిన పాపాత్ములమైన మనము ఆ – ఘనదేవునికి పిల్లలమనబడుటకై = తన కుమారుని మరణ బలిరక్తమున మన – లను స్వీకరించుకొనెను దీనిని జూడరే ॥ఎంత॥